అనాథ విద్యార్థులకు రూ.2 లక్షలు విరాళం

చెక్కును అందజేస్తున్న మోహన్‌రెడ్డి, తదితరులు

ఆర్కేపురం, మే 28 : హైదరాబాద్ తెల్లాపూర్‌కు చెందిన కందూరు మోహన్‌రెడ్డి –నిర్మల దంపతుల పెళ్లి రోజు, మనుమరాలు మోక్ష పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం ఎల్బీనగర్‌లోని అనాథ విద్యార్థి గృహ విద్యార్థుల చదువు కోసం రూ.2లక్షల రూపాయల చెక్కును గృహ అధ్యక్షుడు మార్గం రాజేశ్ సమక్షంలో విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ 2024–25 విద్యా సంవత్సరానికి విద్యార్థులకు అవసరమయ్యే ఫీజు, టెక్స్ బుక్స్, స్టేషనరీ, కొనుగోలు చేయడానికి రూ.2లక్షలు అంద జేశామని తెలిపారు. దాతలు అందిస్తున్న విరాళాలను సద్వినియోగం చేసుకుని అనాథ విద్యార్థి గృహానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన సూచించారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

సైదాబాద్, మే 28 : అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన గుర్తు తెలియని 55 సంవత్సరాల వయస్సు కలిగిన వృద్ధుడి మృతదేహాన్ని సైదాబాద్ పోలీసులు గుర్తించారు. సింగరేణికాలనీలోని బీసీ హాస్టల్ సమీపంలో గుర్తు తెలియని ముస్లిం వ్యక్తి మృతదేహం పడి ఉందని శుక్రవారం సాయంత్రం స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతి చెందిన వ్యక్తి భిక్షాటన చేసుకొనే ముస్లిం వ్యక్తిగా భావిస్తున్నామని, మృతుడి వివరాలు తెలియాల్సి ఉందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని, ఆచూకీ తెలిసిన వారు సైదాబాద్ పోలీసులకు సమాచారం అందించాల్సిందిగా ఏఎస్సై అశోక్ తెలిపారు.

ప్రజలు సుభిక్షంగా ఉండాలి

● ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు, మే 28 : ప్రజలు సుభిక్షంగా ఉండాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. కందుకూరు మండల నాయకులతో కలిసి మంగళవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిపి కడ్తాల్ మండల పరిధిలో గల మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెకు పూజారులు స్వాగతం పలికారు. అనంతరం కందుకూరు మండల కేంద్రంలో ఆమె మాట్లాడుతూ ప్రజలు పాడి పంటలతో పాటు సుఖ శాంతులతో ఉండాలని భగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు. భగవంతుడి దృష్టిలో అందరు సమానమని పేర్కొన్నారు. ప్రజలు దేవాలయాలకు వెళ్లే అలవాటు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు తాల్ల కార్తీక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, గొర్రెంకల రామకృష్ణ ముదిరాజ్, దేశం కృష్ణారెడ్డి, రవీందర్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎల్లమ్మ తల్లి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మైసమ్మ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు..

బడంగ్‌పేట: మహేశ్వరం నియోజక వర్గంలోని తుక్కుగూడలోని రావిర్యాలలో ఉన్న సూర్యగిరి ఎల్లమ్మ తల్లికి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గ ప్రజలను చల్లగా చూడాలని ఆమె అమ్మవారిని వేడుకున్నారు. సకాలంలో వర్షాలు కురిసేటట్లు కృప చూపించాలన్నారు. పాడి పంటలు పండి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్, మే 28 : వర్షాకాలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు గాను విద్యుత్ మరమ్మతుల కోసం బుధవారం ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆస్మాన్‌ఘడ్ డివిజన్ డీఈ హనుమంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ శివగంగా థియేటర్, 11కేవీ తిరుమలహిల్స్, 11కేవీ గడ్డిఅన్నారం ఫీడర్ల పరిధిలో ఉదయం 10 గంటల నుంచి 12 వరకు, 11కేవీ గౌతమ్ నగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుంచి 1. 30 గంటల వరకు, 11కేవీ మిల్క్ బూత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, 11కేవీ ఆర్టీవో ఆఫీస్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు వరకు, 11కేవీ శ్రీనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 వరకు, 11కేవీ పూలతోట ఫీడర్ పరిధిలో ఉదయం 10గంటల నుంచి 11.30 వరకు, 11కేవీ వహెద్ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 11. 30 గంటల నుంచి ఒంటి గంట వరకు,11కేవీ జవహర్‌నగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి 3. 30 గంటల వరకు, 11కేవీ ఎస్ఆర్టీ కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3. 30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, 11కేవీ కాలడేరా ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు, 11కేవీ రోషన్ డెయిరీ ఫామ్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుంచి 1. 30 గంటల వరకు, 11కేవీ ఎంఎంహెచ్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు, 11కేవీ ఉస్మాన్‌పురా ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు, 11కేవీ పట్టన్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి 12 వరకు, 11కేవీ జడ్జెస్ కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12గంటల నుంచి 1. 30 వరకు, 11కేవీ ఆనంద్ నగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 వరకు, 11కేవీ టీబీ హాస్పిటల్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి 11. 30 వరకు, 11కేవీ బీబీకా అల్వా ఫీడర్ పరిధిలో ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు, 11కేవీ యాసిన్ జంగ్ మసీద్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి 3. 30 గంటల వరకు, 11కేవీ మాతా కీ కిడికీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3. 30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు,11కేవీ చంద్రయ్య హాట్స్ ఫీడర్ పరిధిలో ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు ఆయా ఫీడర్ల పరిధిలోని ఆయా ప్రాంతాలతో పాటు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

భగత్‌సింగ్‌నగర్ ఫీడర్ పరిధిలో..

ఆర్కేపురం, మే 28 : భగత్‌సింగ్‌నగర్, హనుమాన్‌నగర్, ఆటోనగర్, ఆర్ఆర్‌కోట్, తట్టిఅన్నారం, హనుమాన్‌నగర్ 33బై11కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా బుధవారం ఈ దిగువ తెలిపిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు సరూర్‌నగర్ డీఈ రామకృష్ణ తెలిపారు. భగత్‌సింగ్‌నగర్ ఫీడర్ పరిధిలో భగత్‌సింగ్‌నగర్, ఇంద్రహిల్స్, శంకర్‌నగర్, వెంకటేశ్వర కాలనీ రోడ్డు నెం.3,5,7,10,12,14,16,18 పరిసర ప్రాంతాలు, హనుమాన్‌నగర్ ఫీడర్ పరిదిలో సాయినగర్ రోడ్డు నెం.3,4,5,6,7,8, కోఆపరేటీవ్ బ్యాంక్ కాలనీ రోడ్డు నెం.1టూ 15 పరిసర ప్రాంతాలు, ఆటోనగర్ ఫీడర్ పరిధిలో అనితనగర్, సాయినాథ్ కాలనీ, రాఘవేంద్రనగర్ కాలనీ, వివేకానందనగర్, పద్మావతి కాలనీ పరిసర ప్రాంతాలు, ఆర్ఆర్‌కోర్ట్ ఫీడర్ పరిధిలో ఎస్‌బీఐ వెంచర్–1, ప్రగతినగర్, ఎల్బీనగర్ టెంపుల్ కాంప్లెక్స్, డీ–మార్ట్ లైన్, దానాపురం పరిసర ప్రాంతాలు, తట్టిఅన్నారం ఫీడర్ పరిధిలో టిఎస్ హౌసింగ్ బోర్డు, కేతన్ ఎన్‌క్లేవ్, శ్రీనివాస హిల్స్, వెంకటేశ్వర కాలనీ, మత్తుగూడ, ఫత్తుల్లాగూడ, శ్రీవిజయ ఎన్‌క్లేవ్, ఏపీసీఓ కాలనీ, సహదేవేసింగ్‌నగర్, దేవి హోమ్స్, శ్రీనివాస కాలనీ, శివపురి కాలనీ, సాయినారాయణ కాలనీ, ఈశ్వర్‌పురి కాలనీ, బ్లైండ్స్ కాలనీ, జైపూరి కాలనీ లాస్ట్ బస్‌స్టాప్ పరిసర ప్రాంతాలు, శ్రీనివాస్ కాలనీ ఫీడర్ పరిధిలో రాక్‌హిల్స్, రాక్‌టౌన్ కాలనీ రోడ్డు నెం.3,4, ఇంద్రప్రస్త కాలనీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

సాహితీవేత్త సురవరం ప్రతాపరెడ్డికి ఘన నివాళి

నివాళులర్పిస్తున్న రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త

మన్సూరాబాద్, మే 28: నాగోల్ కోఆపరేటివ్ బ్యాంకు కాలనీలో మంగళవారం సాంస్కృతిక సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో సుప్రసిద్ధ సాహితీవేత్త సురవరం ప్రతాపరెడ్డి 128వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సురవరం ప్రతాపరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో సామాన్య ప్రజల అణిచివేతను వ్యతిరేకిస్తూ సురవరం ప్రతాప్‌రెడ్డి ప్రజలను చైతన్యవంతులను చేశారని తెలిపారు. అన్యాయాలకు వ్యతిరేకంగా తన రచన పటిమతో నిత్యం పోరాటం చేసి ప్రజల హక్కులను కాపాడటంలో సురవరం ప్రతాపరెడ్డి పాత్ర మరువలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సిటీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షుడు డాక్టర్ కోయి కోటేశ్వరరావు, ఆకృతి సుధాకర్, చేపూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

మాట్లాడుతున్న అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ

ఎల్బీనగర్ , మే 28: మల్కాజిగిరి పార్లమెంటు స్థానంలో ఎల్బీనగర్ అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ పక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పంకజ అన్నారు. మంగళవారం ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలోని అసిస్టెంట్ రిటర్నింగ్ కార్యాలయంలో ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని కౌంటింగ్ సిబ్బంది, అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంకజ మాట్లాడుతూ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన అధికారులు, సిబ్బంది కీలకమైన కౌంటింగ్ పక్రియను కూడా మరింత పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి కౌంటింగ్ పక్రియను విజయవంతం చేయాలన్నారు. కౌంటింగ్ సిబ్బందికి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్‌వోలు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

చెరువులో పడి మహిళ మృతి

బడంగ్‌పేట, మే28: చెరువులో పడి మహిళ మృతి చెందిన సంఘటన మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ కథనం ప్రకారం.. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న పెద్ద చెరువులో మధ్నాహ్నం సమయంలో ఓ మహిళ చెరువులో పైకి తేలి ఉన్నట్లు స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి వెళ్లి చూడగా మృతి చెందిఉంది. మహిళ కండ్ల జోడు, నడుము బెల్టు చెరువు ఒడ్డున పెట్టి చెరువులోకి దూకినట్లు ప్రాథమిక ఆధారాలు ఉన్నాయన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి మృతదేహాన్ని తరలించినట్లు పేర్కొన్నారు.

తాగునీటి పైపులైన్ పనులు పరిశీలన

స్వగృహ కాలనీలో పైపులైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్, మే 28 : డివిజన్ పరిధిలోని నూతనంగా వెలుస్తున్న కాలనీల అభివృద్ధికి ప్రణాళికాద్ధంగా పెద్దపీట వేస్తామని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్ లోని స్వగృహ కాలనీలో జరుగుతున్న తాగునీటి పైపులైన్ పనులను స్థానిక కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి, కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వగృహ కాలనీలో నెలకొన్న సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

అనుమతిలేని పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి

గుర్తింపు రద్దు చేయాలని కోరుతూ నిరసన చేపట్టిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

చర్లపల్లి, మే 28 : జిల్లా వ్యాప్తంగా అనుమతిలేని పాఠశాలలు, కాలేజీల గుర్తింపు రద్దు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఏఎస్‌రావునగర్ డివిజన్, ఈసీఐఎల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ నిరసన చేపట్టారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు, కాలేజీల యాజమాన్యాలు అనుమతులు రాకముందే విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ విద్యా వ్యాపా రం చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అనుమతిలేని పాఠశాలలు, కాలేజీలను గుర్తించడంతోపాటు ఫీజుల నియంత్రణను చేపట్టాలని, లేనిచో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరీష్, అరవింద్, సాయి, నరేశ్, శివ, అదిత్య పాల్గొన్నారు.

ఆకలి రహిత సమాజం కోసం కృషి చేయాలి

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఏసీపీ సంపత్‌కుమార్

ఉప్పల్, మే 28 : ఆకలి రహిత సమాజం కోసం కృషి చేయాలని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సంపత్‌కుమార్ అన్నారు. హబ్సిగూడలోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ స్టోర్‌లో వరల్డ్ హంగర్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా 'ఆకలి రహిత ప్రపంచం' కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..సామాజిక సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఆహారం కోసం ఇబ్బందులు పడేవారిని గుర్తించి, వారికి తగిన తోడ్పాటు అందించాలన్నారు. ఐక్యరాజ్యసమితి సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్–2 జీరో హంగర్ ప్రోగ్రాంకు మద్దతుగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు మొహమ్మద్ అహ్మద్ సోఫి తెలిపారు. ఆకలితో ఉన్నవారికి పౌష్టికాహారం అందించడం బాధ్యతగా భావించాలన్నారు.

కూలిన చెట్టు..

వనస్థలిపురం, మే 28 : ఈ ఫొటోలోని చిత్రం బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాహెబ్‌నగర్, సామనగర్ రహదారిలోనిది. ఆదివారం మధ్యాహ్నం వచ్చిన ఈదురు గాలులు, వర్షానికి చెట్లు నేలకూలిన విషయం విధితమే. కాగా సాహెబ్ నగర్ నుంచి సామనగర్ వెళ్లే ప్రధాన రహదారిలో ఓ చెట్టుకూలి విద్యుత్ తీగలపై పడింది. విద్యుత్ కు అంతరాయం కలగడంతో ప్రత్యామ్నాయంగా సరఫరా చేశారు విద్యుత్ అధికారులు. కానీ ఆ చెట్టును మాత్రం తొలగించలేదు. కరెంటు తీగలపై పడి వేళాడుతూ ప్రమాదకరంగా మారింది. అటు నుంచి నిత్యం వెళ్లే వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. మూడు రోజులు గడిచిన విద్యుత్ అధికారులు కానీ, జీహెచ్ఎంసీ సిబ్బంది కానీ స్పందించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

వ్యభిచార గృహంపై దాడి

● ఇద్దరు అరెస్ట్

మన్సూరాబాద్, మే 28: గుట్టు చప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్న కేసులో ఇద్దరిని నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఓ మహిళను హోంకు తరలించారు. కేసులో ప్రధాన నిందితురాలు పరారీలో ఉన్నారు. పోలీసుల కథనం ప్రకారం.. రాణి అనే మహిళతో కలిసి బాలాపూర్, వివేకానగర్‌కు చెందిన కర్రి కృష్ణవేణి అనే మహిళ నాగోల్, సాయినగర్‌కాలనీలోని రోడ్డు నంబర్ 2లోని ఓ అపార్ట్‌మెంట్‌లో ప్లాట్‌ను అద్దెకు తీసుకుని వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు సదరు ప్లాట్‌పై పోలీసులు దాడి చేశారు. వ్యభిచారం నిర్వహిస్తున్న కృష్ణవేణి తో పాటు విటుడు కుంట్లూరు, పసుమాములకు చెందిన భాస్కర్‌గౌడ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మరో మహిళను హోంకు తరలించారు. వ్యభిచార గృహం నిర్వహిస్తున్న ప్రధాన నిందితురాలు రాణి పరారీలో ఉంది. నిందితుల నుంచి 3 సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి

ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, మే 28 : ప్రతి తెలుగువాడు గర్వించే నాయకుడు దివంగత ఎన్టీఆర్ అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని పనామా చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల్లో రాజకీయ చైతన్యం తీసుకువచ్చిన నాయకుడన్నారు. మన కీర్తిని విశ్వవ్యాప్తం చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్ గుప్త, అనిల్ కుమార్ చౌదరి పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో...

ఎల్బీనగర్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతిని నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి వెంకట్‌గాంధీ హాజరై మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రతి గడపకు సహాయం చేసిన నేత ఎన్టీఆర్ అని అన్నారు. ఆయన రాజకీయ విధానం అందరికీ ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రసాద్ బాబాయ్, మురళీధర్‌రెడ్డి, శరత్, మరాటి భిక్షపతి, మల్లేశ్ యాదవ్, గిరి యాదవ్, శ్రీను, కృష్ణారెడ్డి, కృష్ణవేణి, ఇంద్రా ణి, బ్రమరాంబ, మహి, సుధీకర్ పాల్గొన్నారు.

కందుకూరులో..

కందుకూరు: దివంగత మాజీ సీఎం ఎన్‌టీ రామారావు ఆశయ సాధనకు కృషి చేయాలని మాజీ జడ్పీటీసీ పెద్ద రామయ్య కోరారు. ఎన్టీఆర్‌ను జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో గల ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్, మాజీ సర్పంచ్ డ్యారంగుల జంగయ్య,ఎగ్గిడి సత్తయ్య పాల్గొన్నారు.

హయత్‌నగర్‌లో..

హయత్‌నగర్: మాజీ సీఎం టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని హయత్‌నగర్‌లో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సింగిరెడ్డి మురళీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం హయత్‌నగర్‌లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు మరాఠి భిక్షపతి, మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు దుర్గం మల్లేశ్‌యాదవ్, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు కాటెపాక ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు పిడుగు రవీందర్ ముదిరాజ్, బతుకుల శ్రీనివాస్ గౌడ్, కుమార్ యాదవ్, జెనిగె మహేందర్, సుధాకర్ గౌడ్, రమేశ్ గౌడ్, శివ నాయక్, శివ పాల్గొన్నారు.

చంపాపేటలో...

చంపాపేట: దివంగత ఎన్టీఆర్ హయాంలోనే ఉమ్మడి తెలుగు రాష్ట్రం అభివృద్ధి చెందిందని చంపాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి అన్నారు. మంగళవారం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా తెదేపా చంపాపేట డివిజన్ అధ్యక్షుడు బైగళ్ల రవీందర్ ఆధ్వర్యంలో చంపాపేటలో ఎన్టీఆర్ జయంతిని నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి హాజరై ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డివిజన్ ఉపాధ్యక్షుడు పున్నం వేణుబాబు చౌదరి, నాయకులు ఆరే కృష్ణ, జమీల్‌బాయి, ముత్యాల సత్యనారాయణ, కృష్ణ, వెంకటేశ్



కందుకూరులో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న రామయ్య, నాయకులు

నివాళులర్పిస్తున్న తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సింగిరెడ్డి మురళీధర్‌రెడ్డి

ఫొటోగ్రఫీలో సతీశ్‌లాల్ అందేకర్‌కు పురస్కారం



మన్సూరాబాద్, మే 28: ప్రతిష్టాత్మక రాయల్ ఫొటోగ్రఫీ సొసైటీ హాఫ్ గ్రేట్ బ్రిటన్ వారు ప్రపంచ ఫొటోగ్రఫీ రంగంలో ఫొటో గ్రాఫర్లకు అందిస్తున్న రెండో అత్యున్నత పురస్కారం అసోసియేట్ హానర్‌ను ఎల్బీనగర్‌కు చెందిన సతీశ్‌లాల్ అందేకర్‌కు బహూకరించడం జరిగింది. నాగోల్ డివిజన్ పరిధి కోఆపరేటివ్ బ్యాంకు కాలనీలోని కమ్యూనిటీ హాల్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సతీశ్‌లాల్ అందేకర్ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 170 సంవత్సరాలు కలిగిన ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రాయల్ ఫొటోగ్రఫీ సొసైటీ హాఫ్ గ్రేట్ బ్రిటన్ ద్వారా తనకు లభించిన అసోసియేట్ హానర్ ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు. పది సంవత్సరాలుగా ఒడిశా రాష్ట్రంలోని అలివ్ రిడ్లీ తాబేలు వాటి జీవన విధానంపై, మానవ తప్పిదాల వలన వాటికి జరుగుతున్న ముప్పుపై తీసిన ఫొటో డాక్యుమెంటేషన్‌ను సమర్పించినందుకు ఈ ఘనత దక్కిందని తెలిపారు.

విద్యతో వ్యాపారం చేయొద్దు

రామంతాపూర్, మే 28 : ప్రైవే టు కళాశాలల యాజమాన్యాలు విద్యతో వ్యా పారం చేయవద్దని ఏబీవీపీ రాష్ట్ర నేత బుర్ర అఖిల్ పేర్కొన్నారు. మంగళవారం రామంతాపూర్ లోని పలు కళాశాలలను ఆయ న సందర్శించి మాట్లాడుతూ.. జూన్ నెల ప్రారంభం కానుండటం తో ప్రైవేటు కళాశాలలు విచ్చలవిడిగా విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు. ఈ టెక్నో, కాన్సెప్ట్ ,గ్రా మర్ తదితర పేర్లతోఎల్‌కేజీ, యూ కేజీ లోనే లక్షల ఫీజులు దండుకుంటున్నాయన్నారు .

మైనర్‌కు వేధింపులు

- యువకుడి రిమాండ్

కాచిగూడ, మే 28: పెండ్లి చేసుకోవాలని ఓ మైనర్ వెంటపడుతున్న యువకుడిని కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్సై పి.రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. చిలకలగూడకు చెందిన విజయ్‌భాస్కర్ కుమారుడు జి.నితిన్‌కు కొన్ని నెలల క్రితం చెప్పల్‌బజార్ ప్రాంతానికి చెందిన మైనర్‌తో పరిచయం ఏర్పడింది. దీంతో ఫోన్ నంబర్ తీసుకొని పెండ్లి చేసుకోవాలని వేధిస్తున్నాడు. నితిన్ అందమైన అమ్మాయిలను పరిచయం చేసుకొని మాయమాటలు చెబుతూ బుట్టలో వేసికొని లొంగదీసుకోవడం అలవాటు. కొన్ని నెలలుగా మైనర్ వెంటపడుతుండటంతో ఆమె పోలీసుల